జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 18 జనవరి 2026 పేజీలు : 14






## ఆసరా దుప్పట్ల పంపిణీ

2 లో..

# పారదర్శకంగా మున్సిపల్ వార్డుల
# రిజర్వేషన్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

:మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.



2 లో..

## విద్యా దీపాలు ఆరిపోయాయి..

**రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుల మృతి**

**ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న కారు బోల్తా**

**ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**



ప్రమాదవశాత్తు కారు ప్రమాదానికి గురై కారులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయులు ఇద్దరు మృత్యువాత పడడంతో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి హైవేపై సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సంక్రాంతి సెలవుల అనంతరం విధుల్లో చేరేందుకు కారులో ప్రయాణిస్తున్న నల్లగొండకు చెందిన నలుగురు ప్రధానోపాధ్యాయులు అర్వపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మహిళ ఉపాధ్యాయులు మృత్యువాత పడగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.

2 లో..



## రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా ఎస్పీ, నరసింహా**

2 లో..

**నల్గొండ పట్టణాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా.**

12 లో..

## గవర్నర్ పర్యటన
# ఏర్పాట్లు పరిశీలన

**-పర్యటనకు అవసరమైన పనులను అధికారులు సకాలంలో పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్**

హుజూర్ నగర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)

త్వరలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం లోని ముగ్ధమ్ నగర్ లో అగ్రికల్చర్ కాలేజీ కీ శంకుస్థాపన చేయు ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముగ్ధమ్ నగర్ లో 126.కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజికీ శంకుస్థాపన చేయు శిలాఫలకం ప్రదేశాన్ని పరిశీలించి చదును చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.తదుపరి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా,మఠం పల్లి మండలం, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన...మిగతా 2లో



# పేదలకు 'మాతృదేవోభవ' ఆసరా దుప్పట్ల పంపిణీ

పేదలకు అండగా మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ




కోదాడ టౌన్,జనవరి 17 (ప్రజా జ్యోతి):

చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ అండగా నిలిచింది. శనివారం చిల్లకల్లు సమీపంలోని తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో చలిలో వణుకుతున్న పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. సొసైటీ సభ్యులు, దాతలు కొండూరు మాధవి, శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షురాలు పబ్బా గీత దేవి, వెంకటేశ్వర్లు ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందని, చలికాలంలో పేదల కష్టాలను గుర్తించి ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఒరుగంటి రమాదేవి, బొగ్గారపు రేఖ రామూర్తి, వంకాయల స్వాతి, గరినే కిరణ్మయి, శ్రీనివాస్, వంగవీటి సత్య, ముక్క సుశీల, రాధిక పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

జిల్లా ఎస్పీ, నరసింహ

తుంగతుర్తి, జనవరి 17, (ప్రజా జ్యోతి):

రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.సోమవారం అర్వపల్లి మండలం శివారు ముదిరాజ్ కాలనీ వద్ద ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరగడానికి కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్లనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రమాదం జరిగిన తీరు ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం పై నివేదిక తయారుచేయాలని ఆదేశించారు. అజాగ్రత్త గా వాహనం నడపడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదం సంభవించి ప్రాణం నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అధికారులకు స్థానిక ప్రజలకు ఎస్పీ సూచనలు చేశారు. ఎస్పీ గారు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల నిరంతరం పనిచేస్తూ ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు.రోడ్డు ప్రయాణ సమయంలో అజాగ్రత్తల వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో నివారణ చర్యలు తీసుకుంటూ రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేస్తున్నాము అని తెలిపారు. రోడ్లపై వేగనియంత్రణ సూచికలు, గ్రామ హద్దు సూచికలు, ప్రమాద స్థల సూచికలు, లైటింగ్, మలుపు సూచికలు, నియమాల సూచికలు ఏర్పాటు చేయాలని రహదారుల నిర్వహణ అధికారులకు సూచించారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలి అని ద్విచక్ర వాహనం పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, అతివేగంగా వెళ్ళవద్దు, పరిమితికి మించి వ్యక్తులను వాహనాల్లో ఎక్కించవద్దు అని కోరారు ఎస్పీ వెంట.నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సై సైదులు, ట్రాన్స్పోర్ట్ అధికారులు, రహదారి నిర్వహణ ఉన్నారు.

# పారదర్శకంగా మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి):మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సూర్యాపేట, కోదాడ,హుజూర్ నగర్,నేరేడుచర్ల,తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డులకు ఆయన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించామని తెలిపారు.గత ఎన్నికల రిజర్వేషన్,ఎస్టి, ఎస్సి, బిసి జనాభా లెక్కలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా రాజకీయ పార్టీ ప్రతినిధుల మధ్య రిజర్వేషన్లను పారదర్శకంగా ప్రకటించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు,మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, మున్వర్ పాషా, రాజకీయ పార్టీ ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా దీపాలు ఆరిపోయాయి..

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుల మృతి

ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న కారు బోల్తా ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

తుంగతుర్తి, జనవరి 17, (ప్రజా జ్యోతి):

ప్రమాదవశాత్తు కారు ప్రమాదానికి గురై కారులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయులు ఇద్దరు మృత్యువాత పడడంతో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి హైవేపై సోమవారం ఉదయం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే సంక్రాంతి సెలవుల అనంతరం విధుల్లో చేరేందుకు కారులో ప్రయాణిస్తున్న నల్లగొండకు చెందిన నలుగురు ప్రధానోపాధ్యాయులు అర్వపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మహిళ ఉపాధ్యాయులు మృత్యువాత పడగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.వీరు ప్రతిరోజు నల్లగొండ నుండి తుంగతుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జీహెచ్ఎం గా పనిచేస్తున్న అలుగు ప్రవీణ్ కుమార్, కస్తూరిబా పాఠశాలలో ప్రత్యేక అధికారిగా పనిచేస్తున్న కల్పన, రావుల పెళ్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జీహెచ్ఎం గా పనిచేస్తున్న పోరెడ్డి గీతారెడ్డి, అన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ అలుగు సునీత పనిచేస్తున్నారు.ఈ క్రమంలో సంక్రాంతి సెలవులు ముగియడంతో వీరంతా కారులో రోజువారీగా విధులకు బయలుదేరారు. మార్గమధ్యంలో అర్వపల్లి వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి పల్టీ కొట్టింది.ఈ దుర్ఘటనలో తుంగతుర్తి మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలలో స్పెషలాఫీసర్ గా పని చేస్తున్న కల్పన తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది.మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వారిని హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో రావులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జీహెచ్ఎం గా పనిచేస్తున్న గీత మార్గమధ్యంలో చనిపోయింది.మరో ఇద్దరు ప్రధానోపాధ్యాయులకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాదులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.కాగా అలుగు సునీత, నాలుగు ప్రవీణ్ కుమార్ అక్క తమ్ముడు, దీంతో అన్నారం, రావులపల్లి, కస్తూరి బా, తుంగతుర్తి పాఠశాలలో విషాదం నెలకొంది. ఈ మేరకు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదంపై విచారించారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

-పర్యటనకు అవసరమైన పనులను అధికారులు సకాలంలో పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన జిల్లా ఎస్ పి కె నరసింహ తో కలిసి మట్టపల్లి లో గవర్నర్ రాక ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థానాన్ని పూలతో అందంగా అలంకరించాలని, గవర్నర్ దంపతులు గర్భగుడిలో పూజలు చేయుటకు తగిన ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను, ధర్మకర్తలను ఆదేశించారు. మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, కాలువలు, నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని, రోడ్ల పై ఎక్కడైనా గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండడమే కాకుండా, అత్యవసర మందులు,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, గవర్నర్లు విశ్రాంతి తీసుకొనుటగాను గెస్ట్ హౌస్ శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, గ్రీన్ కార్పెట్లు, రెడ్ కార్పెట్లు పరవాలని, పూల మొక్కలతో దేవాలయాన్ని అందంగా అలంకరించాలని ఆదేశించారు.పోలీస్ శాఖ హెలి ప్యాడ్, పార్కింగ్, ట్రాఫిక్,బందోబస్తు చూసుకోవాలని అలాగే వ్యవసాయ శాఖ, డి ఆర్ డి ఏ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఆదేశించారు. చివరిగా కలెక్టర్, ఎస్ పి లకు వేదపండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలు అందజేశారు

ఈ కార్యక్రమం లో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దారులు కవిత,మంగా, డీఈవో శ్రీధర్ రెడ్డి, ఇంచార్జ్ డి ఆర్ డి ఏ పి డి శిరీష, ఆర్ ఆండ్ బి, డి ఇ సీతారామయ్య, జిల్లా వైద్య అధికారి, డి పి ఓ యాదగిరి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు,విజయ్ కుమార్, ఈవో జ్యోతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి:

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

హుజూర్ నగర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం అమరవీరుల భవనం లో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజా



సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ లో పోరాటం చేస్తారని, వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గంపై ఒత్తిడి తీసుకువచ్చి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా సుపరిపాలన కమ్యూనిస్టులు అందిస్తారని అన్నారు. గతంలో సిపిఎం తరపున ఎన్నికైన కౌన్సిలర్ లు నీతిగా, నిజాయితీగా పాలన కొనసాగించారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కలిసివచ్చే లౌకిక పార్టీలను కలుపుకొని 5 మున్సిపాలిటీలలో పోటీ చేస్తామన్నారు. పార్టీ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన,ఈ సమావేశంలో , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు , జిల్లా కమిటీ సభ్యులు ఒట్టేపు సైదులు, దుగ్గి బ్రహ్మం, పాండు నాయక్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, బాలు నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీలం, శీను,రేపాకుల మురళి, తురక వీరయ్య,చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, జిఎంపిఎస్ జిల్లా నాయకుడు పాశశీ వెంకటనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న, పాశం వీరబాబు,మీసాల వీరబాబు,పంగా వెంకటి, దుగ్గి వేణు, ఇంటి తిరపయ్య, చింతకాయల మల్లయ్య,పాల్గొన్నారు.

### కొండపల్లి సీతారామచందర్ రావు మృతి బాధాకరం

కోదాడ టౌన్, జనవరి 17 (ప్రజా జ్యోతి):

కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు, కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల సూపరిడెంట్ కొండపల్లి సీతారామచందర్ రావు మృతి బాధాకరమని కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబులు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన సంతాప సభలో క్లబ్ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఉద్యోగంలో కూడా నిబద్ధతతో సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేపల్లి సత్యనారాయణ, ఓరుగంటి రవి, కారుమంచి సత్యనారాయణ, గుండా పునేని వేణుగోపాలరావు, రావెళ్ల సీతారామయ్య, మాదాల వెంకటేశ్వరరావు, ఆవుల రామారావు, సట్టు నాగేశ్వరరావు, కక్కిరేణి హరిబాబు, కోటమర్తి విద్యాసాగర్ రావు, రామిశెట్టి రామకృష్ణ, చింతలపాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ, వంగవీటి గురునాథం, బెనర్జీ పాల్గొన్నారు.



# బోధన కోసం బయలుదేరి తిరిగిరాని లోకం..

### ఉపాధ్యాయుల మృతిపై సర్పంచ్ లా సంతాపం

తుంగతుర్తి, జనవరి 17,(ప్రజా జ్యోతి):

విధి నిర్వహణలో భాగంగా పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయి బాబా, రావులపల్లి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ విచారం వ్యక్తం చేశారు. సంక్రాంతి సెలవులు



ముగిసిన అనంతరం తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నల్గొండ నుండి విధులకు



హాజరవుతున్న క్రమంలో జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ఉపాధ్యాయులు తీవ్ర గాయాల పాలవగా, రావులపల్లి జడ్పీహెచ్ఎస్ సునీత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత, మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఎస్ఓ కల్పన మృతి చెందారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఉపాధ్యాయులతో కలిసి నివాళులర్పించి సర్పంచులు మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల అకాల మరణం సమాజానికి తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన ఉపాధ్యాయులకు సర్పంచ్ లు మృతుల సహచర ఉపాధ్యాయులతో కలిసి ఘన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కోదాడ రచయితకు బాలల సాహితీ పురస్కారం

### కొండ్లే రవికుమార్ కు బాలల సాహితీ పురస్కారం

కోదాడ టౌన్, జనవరి 17 (ప్రజా జ్యోతి):

సాహితీ లోకంలో తన కలంతో గళంతో రాణిస్తున్న కోదాడ పట్టణానికి చెందిన కొండ్లే రవికుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. శనివారం తిరుపతిలో జరిగిన బాలల సాహిత్యోత్సవ వేదికపై రవికుమార్ రాసిన 'సమిష్టి కృషి' కథకు బాలల నేస్తం సంస్థ అవార్డును అందజేసింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర సారసత్య పరిషత్ ప్రతినిధి గరిపెల్లి అశోక్ మాట్లాడుతూ నాయిని కృష్ణకుమారి చే 'కోకిల'గా నామధేయం పొందిన రవికుమార్, రేడియో వ్యాఖ్యాతగా



కూడా విశేష ప్రజాదరణ పొందారని అన్నారు. వైవిధ్యమైన కథలు, కవితల ద్వారా ఆయన చేస్తున్న సాహిత్య సేవకు ఈ పురస్కారం తగిన గుర్తింపు అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రవికుమార్ కు పురస్కారం రావడం పట్ల కోదాడ పట్టణంలోని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి తోడ్పడతాయి

### గుడిబండ సర్పంచ్ మందుల నాగయ్య

కోదాడ రూరల్జనవరి 17( ప్రజాజ్యోతి)

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతగానో తోడ్పడతాయని గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామం లో సంక్రాతి పండుగ సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేసినారు. గెలుపొందిన వారికి ప్రైజ్ డిస్ట్రిబ్యుషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పాల్గొని ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసం కలిగిస్తవి అని పెర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జై సింహా రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు పులి తిరుపతి బాబు, వార్డ్ నెంబర్ కుక్కడపు ఖాజా, వార్డ్ నెంబర్ రమాదేవి, సైదులు, నర్సిరెడ్డి, పులి ఇసాకు, నాగరాజు, ఇబ్రహీం, భద్ర, యూనస్,పవన్, ఖలీం, నవీత్ తదితరులు పాల్గొన్నారు.



# కారు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలి

కోదాడ టౌన్, జనవరి 17 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా అర్వపల్లి వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన తుంగతుర్తి కేజీబీవీ ఎస్ఓ కల్పన, రావులపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గీత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్రాంతి సెలవుల అనంతరం పాఠశాలల పునః ప్రారంభం కొరకు విధి నిర్వహణలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు. మృతి చెందిన ఉపాధ్యాయులకు ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు



ఇచ్చిన ఈ హెచ్ ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు) వైద్యము అందక నిరుపయోగంగా మారి, అనేకమంది ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కార్పొరేట్ వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# మానవత్వం చాటుకున్న పీర్లకొట్టం బజార్ కబడ్డీ టీం విజేతలు

**నూతనకల్, జనవరి 17 ప్రజాజ్యోతి:**

గ్రామీణ క్రీడల్లో చత్తా చాటిన క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మరియూ పీడీఎస్ యూ, పీవైఎల్ రెండు వేరు వేరుగా క్రీడలు నిర్వహించారు. ఈ మేరకు పీర్లకొట్టం బజార్ టీం రెండు చోట్ల విజేతలుగా నిలిచారు. రెండుచోట్ల ద్వితియ బహుమతి అందుకున్నట్టు టీం సభ్యులు తెలిపారు. విజేతలకు నిర్వహన కమిటీ తరుపున షీల్డ్ తో పాటు ప్రైజ్ మనీని అందచేశారు. ఈ సందర్భంగా విజేతలకు వచ్చిన రూ. 5000 ప్రైజ్ మనీని ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన గుణగంటి పరమేష్ కు అదించి మానవత్వం చాటుకున్నారు. మానవత్వం చాటుకున్న పీర్లకొట్టం బజార్ కబడ్డి టీంను గ్రామస్థులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో కబడ్డీ



టీం సభ్యులు పుసులు మహేష్, రేసు మహేష్, వెల్మకంటి గణేష్, శిగ మహేష్, బిక్కి సతీష్, పిల్లి మనోజ్, పులుసు ఉమేష్, కారుపోతుల సాయిమంజున్, బొలగాని ఉదయ్, బొలగాని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు..

# ఇంద్రియాల్ సీఎం కప్ టార్చ్ లైట్ ర్యాలీ




**భూదాన్ పోచంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఇంద్రియాల గ్రామంలో సీఎం కప్ 2025 క్రీడోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ దిరావత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో టార్చ్ లైట్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ క్రీడోత్సవాల ద్వారా గ్రామీణ యువతలో క్రీడాప్రతిభ వెలుగులోకి తీసుకురావడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెవెల్లీ అశోక్, ప్రదానోపాధ్యులు గురునాథం, వార్డు సభ్యులు మొగిలిపాక గోపాల్, దొడ్డి సుధాకర్, గ్రామ కార్యదర్శి శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు స్పందన, యూసిఫ్, అఫ్జల్, ఉన్నీసాబేగం, శ్రీహరి, అనురాగ్ కుమార్లతో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి**

**తిమ్మాపురం గ్రామాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటాం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి,రూరల్ జనవరి 17**

(ప్రజాజ్యోతి)ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండలం, తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి పి,ఏ,సి,ఎస్ మాజీ చైర్మన్,ఎడ్ల సత్తి రెడ్డి,యూత్ ఐకాన్ మొహమ్మద్ అబ్దుల్ సమి భాయ్,మాజీ ఎంపిటిసి ఉడుత,ఆంజనే యులు,మోర



నర్శిలతో కలిసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతు తిమ్మాపురం గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని, అతి త్వరలో మన సమస్యలు పరిష్కారం చేస్తామని మనకు ప్రభుత్వ,పెద్దలు హామీ ఇచ్చారని నేను ఏది చేసినా ఊరి ప్రజలకోసమే,నని అన్నారు.అదే విధంగా నన్ను ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నుకున్న తిమ్మాపురం ప్రజల బాగోగులు వారి సంతోషమే నా సంతోష మని నా లక్ష్యం మన ఇండ్ల నష్టపరిహారం ఇప్పించడం, మరియు అన్నిరకాల నష్టపరిహారాలు తీసుకురా వడం,నూతన గ్రామాన్ని అన్ని రకాల మౌళిక వసతులతో అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా పనిజేస్తానని తిమ్మా పురం ఊరి అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జోరు

**ఆలేరు జనవరి 17( ప్రజా జ్యోతి)**



తొందరలోనే జరిగే మున్సిపల్ ఎన్నికలలో ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జోరు ఉంటుందని పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గెలిపిస్తాయని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెట్టిన మేనిఫెస్టో పూర్తి చేసిందన్నారు. మున్సిపాలిటీలో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కనబడుతుంది అన్నారు. అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ఎంపీటీసీలను ఓటర్లు గెలిపిస్తారన్నారు.

# చెరువుగట్టు దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుబ్బారెడ్డి సత్తి.

**నార్కట్ పల్లి, జనవరి 17 ( ప్రజా జ్యోతి ):**



మండల కేంద్రంలోని న్యూ వివేరా హోటల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుబ్బారెడ్డి సత్తి. కుటుంబ సమేతంగా చెరువుగట్టు దేవస్థానానికి విచ్చేసిన సందర్భంగా నార్కట్పల్లి మండల తాసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు న్యూ వివేరా హోటల్ లో ఘనంగా సన్మానించారు. చెరువుగట్టు దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన సుబ్బారెడ్డి సత్తి. పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు, దేవాలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ.కే నాగరాజు, నార్కట్ పల్లి ఎస్సై విష్ణుమూర్తి, ఆలయ ఈవో మోహన్, రాంబాబు, సెంట్రల్ నజీర్ డిస్ట్రిక్ట్ కోర్ట్, నల్లగొండ జగదీష్, సీనియర్ సహాయకులు డిస్టిక్ కోర్టు నల్గొండ, ఆర్ ఐ. తరుణ్ పాల్గొన్నారు.

# నేడే ఖమ్మంలో సిపిఐ భారీ బహిరంగ సభ

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు**

**-పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు**

**హుజూర్ నగర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)**

నేడు సిపిఐ శతావసంతాల సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిజాన్ని కాపాడుకోవడం అంటే ప్రతి ఒక్కరూ తమని తాము కాపాడుకోవడమే అని తెలిపారు. కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, జక్కుల రమేష్,యల్లావుల రమేష్,మామిడి వెంకయ్య,జడవెంకన్న,చెన్నబోయిన సైదులు,గౌతమ్ పాల్గొన్నారు.




# వైయస్సార్ కాలనీలో పలు సమస్యలను పరిశీలిస్తున్న సర్పంచ్ భరత్ గౌడ్

నార్కట్ పల్లి, జనవరి 17 ( ప్రజా జ్యోతి): వైయస్సార్ కాలనీలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించే దిశగా సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ శనివారం మోటార్ రిపేర్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద ఉమా గిరి ప్రసాద్, జిల్లా మహేష్, బకరం జానీ, జాన్ బి చాంద్ పాషా, పెద్దింటి అనిల్, జిల్లా చిన్న, మంద శ్రవణ్ పాల్గొన్నారు.



# దాడి చేసినవారిని కఠినంగా శిక్షిస్తాం - ఎస్పీ నరసింహ

**బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం**

**గ్రామాల్లో శాంతి భద్రతలే లక్ష్యం**

**బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా ఎస్పీ**

చింతలపాలెం జనవరి 17 (ప్రజా జ్యోతి) : దాడి చేసేవారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. చింతలపాలెం మండలం తమ్మారం గ్రామంలో శుక్రవారం జరిగిన దాడి ఘటన నేపథ్యంలో ఆయన శనివారం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రతీకార దాడులకు పాల్పడవద్దని సూచించారు. ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన





చర్యలు తీసుకుంటామని, నిందితులకు శిక్షలు పడేలా పటిష్టంగా కేసులు నమోదు చేస్తామని అన్నారు. చట్టంపై నమ్మకం ఉంచి సహనంతో వ్యవహరించాలని, ఎవరైనా ఎంతటి వారైనా తప్పు చేస్తే వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐలు సందీప్, పరమేష్, నవీన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆశ వర్కర్లకు ఏక రూపు దుస్తులు పంపిణీ

**మునగాల జనవరి 17 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ఆశ వర్కర్లకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, ఆశ కార్యకర్తలు గ్రామీణ వ్యవస్థలో వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్య భూమిక పూజిస్తున్నారని, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకు వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆశ వర్కర్లని కోరారు, ఆశలకు యూనిఫామ్ అనేది ఒక అధికార గుర్తింపు అని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు నెంబర్లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ మున్సిపాలిటీలో ముందే మోగిన ఎన్నికల నగారా

**రిజర్వేషన్ల మార్పుతో మాజీ కౌన్సిలర్ల గుండెల్లో రైళ్లు**

**తాజా మాజీ కౌన్సిలర్ల స్థానాలు రిజర్వేషన్లతో గల్లంతు**

**సిట్టింగ్ అభ్యర్థులు డైలామాలో**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న మాజీ కౌన్సిలర్లు**

**కాంగ్రెస్ పార్టీ తరఫున 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తుందా**

**పార్టీపరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సిద్ధమంటున్న బిఆర్ఎస్**

**కోదాడ టౌన్,జనవరి 17 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మున్సిపల్ ఎన్నికల నగారా మ్రోగకముందే, సూర్యాపేట జిల్లా కలెక్టర్ విడుదల చేసిన తాజా వార్డుల రిజర్వేషన్ల ప్రకటన మాజీ కౌన్సిలర్లలో కలవరం రేపుతోంది. తమ పట్టున్న స్థానాలు రిజర్వేషన్ల మార్పుతో చేజారిపోవడంతో చాలామంది సీనియర్ నాయకుల గుండెల్లో రైళ్ళు




పరిగెత్తుతున్నాయి.

**మారిపోయిన లెక్కలు**

గత ఐదేళ్లుగా వార్డుల్లో పట్టు సాధించి, మళ్లీ గెలిచి తీరుతామని ధీమాగా ఉన్న మాజీ కౌన్సిలర్లకు కొత్త రిజర్వేషన్లు షాక్ ఇచ్చాయి. ప్రధానంగా జనరల్ స్థానాలు రిజర్వ్డ్ కావడంతోనూ, ఎస్సీ, బీసీ మహిళా కోటాల్లో మార్పులు రావడంతోనూ సిట్టింగ్ అభ్యర్థులు డైలమాలో పడ్డారు. తాము పోటీ చేయాలనుకున్న వార్డులు ఇతరులకు కేటాయించడంతో, ఇప్పుడు ఏ వార్డు నుంచి పోటీ చేయాలి? అసలు అవకాశం దక్కుతుందా? అనే ఆందోళన వారిలో కనిపిస్తోంది.

**కలెక్టర్ ప్రకటనతో మొదలైన కసరత్తు**

జిల్లా కలెక్టర్ రిజర్వేషన్లను ఖరారు చేయడంతో, రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. రిజర్వేషన్లు అనుకూలించని నేతలు తమ భార్యలను లేదా కుటుంబ సభ్యులను బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. మరికొందరు తమకు అనుకూలమైన పక్క వార్డుల వైపు చూపు చూస్తున్నారు.

**ఆశావహుల్లో టెన్షన్:**

మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలనుకున్న కొత్త ఆశావహులకు ఈ రిజర్వేషన్లు కొన్నిచోట్ల వరంగా మారగా, పాత కాపులకు మాత్రం సవాలుగా మారాయి. వార్డుల సరిహద్దుల మార్పు, రిజర్వేషన్ల లెక్కలతో ఓటర్లను ఎలా ప్రసన్నం చేసుకోవాలనే అంశంపై మాజీ కౌన్సిలర్లు అంతర్మథనంలో పడ్డారు.

**ప్రస్తుత స్థితి (జనవరి 2026 నాటికి)**

ప్రభుత్వం ఇటీవల మున్సిపల్ రిజర్వేషన్ల జాబితాను విడుదల చేసింది. దీని ప్రకారం, చట్టబద్ధమైన పరిమితులకు లోబడి బీసీలకు సుమారు 25-34 శాతం రిజర్వేషన్లను (మున్సిపాలిటీలను బట్టి) అధికారికంగా కేటాయించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అధికారిక రిజర్వేషన్ల కంటే అదనంగా, అనధికారికంగా తన టికెట్లలో బీసీలకు 42 శాతం వాటా ఇచ్చేందుకు మొగ్గు చూపుతారా అనేది ఆసక్తికరమైన విషయం.గెలిచే అవకాశం ఉన్న స్థానాల్లోనే బీసీలకు టికెట్లు ఇవ్వాలని బీసీ నేతలు పార్టీని కోరుతున్నారు. ప్రభుత్వం చట్టబద్ధంగా 42 శాతం అమలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ కోర్టు అడ్డుకుంది. కానీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో 42 శాతం బీసీలకు అవకాశం కల్పించడం ద్వారా తన హామీని నెరవేర్చుకోవాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**కోదాడ మునిసిపాలిటీలో 42% బీసీ రిజర్వేషన్లకు సిద్ధమవుతున్న బిఆర్ఎస్**

తెలంగాణ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ 'బీసీ రిజర్వేషన్లు' ప్రధానాంశంగా మారాయి. ముఖ్యంగా కోదాడ మునిసిపాలిటీలో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలనుకుంటున్న బిఆర్ఎస్

**బీసీల సామాజిక న్యాయం**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి 'బీసీల సంక్షేమం' తమ ప్రాధాన్యత అని చెబుతూ వస్తోంది. జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు ఉండాలన్న డిమాండ్కు మద్దతుగా, కోదాడ వంటి మునిసిపాలిటీలలో 42 శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా బీసీలకు రాజకీయ అధికారాన్ని మరింత చేరువ చేస్తామని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

**స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం**

మునిసిపాలిటీ పరిధిలోని వార్డుల విభజన మరియు రిజర్వేషన్ల కేటాయింపులో బీసీలకు పెద్దపీట వేయడం ద్వారా వెనుకబడిన వర్గాల నేతృత్వంలో అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ భావిస్తోంది. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు, ఇప్పుడు ఈ రిజర్వేషన్ల హామీతో బీసీ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలని పార్టీ చూస్తోంది.

**రాజకీయ వ్యూహం**

కోదాడ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గాల జనాభా గణనీయంగా ఉంది. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ల హామీ కేవలం ఎన్నికల నినాదం కాదని, ఇది సామాజిక బాధ్యత అని బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టం చేస్తోంది. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చైనా లేదా తమ కార్యాచరణ ద్వారా అయినా ఈ కోటాను అమలు చేస్తామని వారు చెబుతున్నారు.

**ప్రతిపక్షాల విమర్శలు - బీఆర్ఎస్ కౌంటర్**

రిజర్వేషన్ల పెంపుపై చట్టపరమైన చిక్కులు ఉన్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నప్పటికీ, సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. కోదాడలో బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వారు ప్రచారం చేస్తున్నారు.



# రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

## శర్బనాపురం సర్పంచ్ మొగుల గాని నరసయ్య

ఆలేరు జనవరి 17( ప్రజాజ్యోతి)



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతు బంధును రైతు భరోసా పేరు మార్చి సమయానికి ఇవ్వకపోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని శార్బనాపురం గ్రామ సర్పంచ్ మోగులగాని నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతు బంధు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వర్షాకాలం జూన్ లో యాసంగిలో డిసెంబర్లో రైతుబంధు విడుదల అయ్యదని రైతులకు పెట్టుబడికి ఇబ్బంది లేకుండా పంటలు వేసుకోవడానికి సమయానికి రైతుబంధు వచ్చేదని వివరణ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అలా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగిలో వరి నాట్లు దాదాపు 90 శాతం పూర్తయిన ఇంకా రైతుబంధు రైతు భరోసా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు విడుదల చేయకపోతే రైతులందరితో కలిసి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల సర్పంచ్ లు ఒడ్ల శోభన్ బాబు, ఎస్ రెడ్డి మంజుల, పరిదే మమత, బెదరబోయిన యాకమ్మ తదితరులు పాల్గొన్నారు

# 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



ఆలేరు జనవరి 17( ప్రజా జ్యోతి )

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో సంక్రాంతి పండుగ రోజు కొత్తకొండ రాజేష్ కూతురు అనన్య ఊర్లో అనుకోకుండా యాక్సిడెంట్ కావడంతో కలకు తీవ్రంగా గాయమైన సంఘటన తెలుసుకొని గ్రామానికి చెందిన ఆల్క వెంకటయ్య నరసమ్మ భరత్ కుమారుల స్వచ్ఛత సంస్థ తరఫున చిన్నారికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఛత్రజ్ఞ శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారి అది త్వరగా కోలుకోవాలని దేవుడిని కోరుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా ఆర్థిక సహాయం చేసేవారి ఉంటే సహాయం చేయగలరని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూర్ నగర్ జనవరి 17 ( ప్రజా జ్యోతి)




పదో తరగతి కలిసి చదువుకున్న విద్యార్థులంతా 16 సంవత్సరాల తర్వాత ఒకే చోట చేరి సందడి చేశారు. శనివారం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. హుజూర్ నగర్ కృష్ణవేణి పాఠశాలలో 2009-2010 పదో తరగతి చదువుకున్న 40 మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరై నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను పిలుచుకొని గౌరవంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేసి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కృష్ణారావు, విజయలక్ష్మి, రజనీకాంత్, రామకృష్ణ,రోషయ్య, వీరస్వామి, ఓంకార్,శ్రీకాంత్, పద్మ లు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల్ని గుర్తుంచుకొని ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి ఆహ్వానించడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమా శంకర్ స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ

## శ్రీశ్రీ ఉమా శంకర్ స్వామి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి



ఆలేరు జనవరి 17 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో శ్రీ శ్రీ ఉమా శంకర్ స్వామి ఆలయ చైర్మన్ చామల రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మొగుల గాని నరసయ్య శనివారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీత బిక్షపతి, కారే పద్మ, మొగుల గాని లలిత, కారే అండాలు, బుగ్గ సిద్ధమ్మ, రాములమ్మ, రాధమ్మ, పంతులు అనంతశర్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తా

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ

భూదాన్ పోచంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి)

పోచంపల్లి పట్టణంలోని బీసీ కాలనీ... మహమ్మాయి కాలనీ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 417లో ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై ఏర్పడిన సమస్యను వెంటనే పరిష్కరిస్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం కాలనీ ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇప్పటికే గృహాలు నిర్మించుకున్నప్పటికీ, ఆయా స్థలాలను ప్రొహిబిషన్ లిస్టులో చేర్చి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఆయా స్థలాలను ప్రొహిబిషన్ లిస్టు నుంచి తొలగించి, రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, ఐదో వార్డు భాత్క శంకర్, టౌన్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేశం, భోగ నరసింహ, కడవేరు హనుమంతు, గోర్కంటి రాజు, గోర్కంటి మహేష్, పొన్నమని నరేష్, ఇబ్రహీంపట్నం శివ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం పూజలు

## బిర్లా ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత

ఆలేరు జనవరి 17 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత జనగామ జిల్లాలోని సిద్దులగుట్ట శివాలయంలో సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న ఆలయంలో కొండపోచమ్మ ఆలయంలో రాజన్న సిరిసిల్ల ఆలయంలో వేములవాడ రాజన్న ఆలయంలో కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అనిత మాట్లాడుతూ ఆలేరు ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి కోసం దేవుడు ఆశీస్సులు చేయాలని కోరారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మోత్కూర్ మున్సిపాలిటీలో వార్డు రిజర్వేషన్లు ఖరారు

మోత్కూరు జనవరి 17 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేశారు.



# ఆశా వర్కర్లకు చీర యూనిఫాం పంపిణీ



గరిడేపల్లి,జనవరి 17(ప్రజా జ్యోతి):

గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో పల్లె దవాఖాన హాస్పిటల్లోని ఆశా వర్కర్లకు చీర యూని ఫాం పంపిణీ కార్యక్రమం సర్పంచ్ నందిపాటి కవిత జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నందిపాటి కవిత జానయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆశా వర్కర్ల సేవలు అమూల్యమైనవి అని అన్నారు.కష్ట కాలంలోనూ వారు అంకిత భావంతో పని చేస్తున్నారనీ వారి గౌరవం పెరిగేలా గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుంది అని తెలిపారు. భవిష్యత్తు లో కూడా ఆశా వర్కర్లకు అవసరమైన అన్ని విధాలా మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మదర్, డా.అఖిల్ కిషోర్,ఎఎన్ఎమ్ విజయ్,లలిత, శకుంతల,ఆశాలు సంధ్య,పద్మ, లక్ష్మీ,హెడ్ మాస్టర్ వెంకటేశ్వరులు, కార్యదర్శి ప్రేమలత,అశ్వినీ,కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# పశువులు జీవాలు ఇంటి వద్దకు తెచ్చుకోవాలని డప్పు చాటింపు

రాజాపేట, జనవరి 17 (ప్రజా జ్యోతి)

రాజపేట మండలం బేగంపేట గ్రామ శివారులో పులి సంచరిస్తున్న జాడలు నిర్ధారణ కావడంతో వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులు జీవాలను ఇంటికి తెచ్చుకోవాలని బేగంపేటలో డప్పు చాటింపు చేశారు. శనివారం రాత్రి తహసీల్దార్ ప్రదీప్ ఆదేశాల మేరకు సర్పంచి, జిపిఓ లు డప్పు చాటింపు వేయించారు. వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దని, రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలపై సైకిళ్లపై ప్రయాణించొద్దని సూచించారు. ఆదివారం ఉదయం జిల్లా ఫారెస్ట్ అధికారులు పరిసర ప్రాంతాన్ని గాలింపు చేయనున్నట్లు చెప్పారు

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన కే.ఆర్. ఆర్ ఫౌండేషన్

రాజాపేట జనవరి 17 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం

చల్లూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కే. ఆర్.ఆర్.పౌండేషన్ చైర్మన్ కంచర్ల రామచెంద్రారెడ్డి శనివారం క్రీడాదుస్తులు పంపిణి చేశారు. ఈ దుస్తులు గ్రామ సర్పంచ్ బీమగాని రూపా బాలనర్సయ్య, ఉపసర్పంచ్ బొంత సుధాకర్, విద్యాకమిటి చైర్మన్ బీమగాని కవిత, ప్రధానోపాధ్యాయురాలు బి.వసంత ల చేతులమీదుగా పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, శ్రీపతి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యానీ ఉపాధ్యాయులు పి. రాజు, ఏ.సత్తిరెడ్డి, కే.రమేష్, జి. సుశీల, టీ. వీరభద్రం, కే. అమరేందరరెడ్డి, కే. నాందేవ్, కే. వరలక్ష్మి, డి.కృష్ణవేణి, డి. వినయ్ కుమార్, ఏ. సారంగపాణి,నంగునూరి. వెంకటేష్,యాదేందర్, సార్ల రాధకృష్ణ,బొంత రాజు, మహేశ్వరం భాస్కర్, పాలుగోన్నారు.



# ఆటలు ఐక్యతకు చిహ్నం ములకలపల్లి రాములు

మునగాల జనవరి 17 ప్రజా జ్యోతి

మునగాల( కొక్కిరేణి ) సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు కొక్కిరేణి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు మరియు ముగ్గుల పోటీలు శుక్రవారం అర్ధరాత్రి పూర్తికాగా ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఎం మహిళ డివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఈ ఆటలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ క్రీడలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ఆయన అన్నారు గ్రామాల్లో క్రీడలు నిర్వహించడం వల్ల కులమత బేధాలు లేకుండా గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసిమెలిసి ముందుకు సాగుతారని క్రీడలు ఐక్యతకు చిహ్నం అని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాలకతీతంగా సిపిఎం పార్టీ క్రీడలను ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు ఈ క్రీడల్లో మొదటి కబడ్డీ మొదటి బహుమతిగా కల్లూరు ద్వితీయ బహుమతిగా కొక్కిరేణి గెలుపొందినట్లు రాముల తెలిపారు ఈ యొక్క సభ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరగగా సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు వట్టేపు సైదులు సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ




గ్రామ శాఖ కార్యదర్శి ధరావత్ రవి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నూక రంగయ్య మాల మహానాడు మహిళా రాష్ట్ర కార్యదర్శి పాలపాటి సుమలత సిపిఎం మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ములకలపల్లి ఝాన్సీ లక్ష్మి గ్రామ వార్డు నెంబర్ ముంత సైదులు గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న గ్రామ మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం ఇంటూరు హుస్సేన్ గ్రామ శాఖ అధ్యక్షులు డివైఎఫ్ఐ మామిడి పెద్ద గురుమూర్తి నాయకులు మామిడి చిన్న గురుమూర్తి ములకలపల్లి నాగరాజు రిటైర్డ్ టీచర్స్ పొటు నరసింహారావు పొటు శేషగిరిరావు ఎల్లవుల సైదులు రావులపెంట శేషగిరి దాసరి నరేష్ జాల వీరబాబు కోటయ్య గడ్డం సైదులు పొన్నం బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో శారీరక దృఢత్వం స్నేహభావం పెంపొందుతుంది

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి):క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృవత్వానికి, స్నేహభావం పెంపొందడానికి దోహదపడుతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో మొరిగాల బిక్షం గౌడ్, సత్తెమ్మల జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిగాల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్ నెంబర్ తెలిపే బోర్డులను ప్రారంభించారు. అనంతరం మొరిగాల బిక్షం గౌడ్, సత్తెమ్మల జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొరిగాల ఉపేందర్ గౌడ్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బోర్డుల ఏర్పాటు, జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించటం అభినందనీయం అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు సాధనకై ముందుకు సాగాలన్నారు.ఈ





కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ,శ్రీ దండు మైసమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎండీ ఫసియోద్దీన్ ముక్రం, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్, మాజీ కౌన్సిలర్లు అనంతల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్,19వ వార్డు పార్టీ అధ్యక్షుడు గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్,తన్వీర్ హుస్సేన్,కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, గడ్డం వెంకన్న, మద్దెబోయిన శ్రీనివాస్, చిరువెళ్ల శబరి,పంతంగి దశరథ, కొత్తపల్లి వెంకన్న, నబీ ఖాన్, జావేద్,వినయ్, వార్డు నాయకులు వెంకన్న,పృధ్వీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశముఖీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

భూదాన్ పోచంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశముఖీ గ్రామంలో పోతుల ముత్యాలుకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60,000 చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందించేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసరి జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్ల రాజారామ్, యాదగిరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు ప్రచారాలను కాదు.. అభివృద్ధిని చూడండి..!

## - ఎమ్మెల్యే బిఎల్ఆర్

### పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**మిర్యాలగూడ, జనవరి 17,( ప్రజాజ్యోతి ):**

తమ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేసే తప్పుడు ఆరోపణలు పట్టించుకోవద్దని, చేస్తున్న అభివృద్ధి పనులను గమనించాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)మిర్యాలగూడ పట్టణంలో శనివారం పలు అభివృద్ధి





కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. సర్దార్ సర్వాయి పాపన్న కౌండిన్య భవనానికి అనుసంధానంగా బ్రిడ్జి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 38వ వార్డు వినోభానగర్ లో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు దూసుకుపోతున్నామన్నారు. తాము చేపడుతున్న అభివృద్ధిని ఓర్చుకోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్లు పట్టణ అభివృద్ధి పట్టించుకోని వారు ఈరోజు నీతి వాక్యాలు మాట్లాడుతున్నారని, ప్రజలకు అన్ని తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, డి ఇ వెంకన్న, గౌడ సంఘం నాయకులు గుండు శ్రీరాములు గౌడ్, గుండు నరేందర్ గౌడ్, కోడిరెక్క శౌరి, రాజేందర్, ఇంద్ర కుమార్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నేలమర్రి సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నూతన ఉద్యోగం సాధించిన కొలకపంగు విజయ్ కుమారు కు ఘన సన్మానం సన్మానం

**మునగాల జనవరి 17 ప్రజా జ్యోతి**

మునగాల: మండల పరిధిలోని నేలమరి గ్రామానికి చెందిన కొలకపంగు విజయ్ కుమార్, ను, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించినందుకు, నేలమర్రి సిపిఎం పార్టీగ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కన్వీనర్ బట్టుపల్లి ఉపేందర్, మరియు పిఎన్ఎం జిల్లాఅధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, మాట్లాడుతూ, సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన, విజయ్



కుమార్, నేలమరి గ్రామంలో అనేకమంది యువకులకు ఆదర్శం అన్నారు అదేవిధంగా విజయకుమార్ ని ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో అనేకమంది యువకులు ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,బట్టుపల్లి సుందరయ్య, ఎస్.కె నభి సాబ్, రామాంజనేయులు, భాస్కర్ చారి, బి సురేందర్, బి రాందాసు, బి కిరణ్, ఆర్ నాగేశ్వరరావు, కే సుందరయ్య, బి సుందరయ్య నాయకులు గ్రామయువకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రానించాలి: సర్పంచి ముద్దం మల్లేష్

చింతపల్లి జనవరి17 (ప్రజాజ్యోతి) గ్రామాల్లో యువత క్రీడలపై ఆసక్తి చూపాలని మోదుగులమల్లెపల్లి సర్పంచి ముద్దం మల్లేష్ అన్నారు.యువత క్రీడల్లో రానించడం ద్వారా శరీరకఆరోగ్యంతో మనిషికి వికాసం పొందగలుగుతామని తెలిపారు.అందుకే ప్రత యువకుడు క్రీడల్లో రాణించాలని కోరారు.ఆటల్లో గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని క్రీడాకారులకు వెళ్ళడించారు.మోదుగులమల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబర్చిన మొదటి బహుమతి ఓజి టీమ్ జి.నగేష్ (కెప్టెన్) జి.నర్సింహ,జి. మహేష్,బి.కాటమ్,బి.యుగేందర్,డి.గోపి,కె.సీతారాం లకి సర్పంచి ముద్దం మల్లేష్ స్పెన్సర్ గా 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.అనంతరం ద్వితీయ బహుమతి గెలుపొందిన టీమ్ జంపాల



జగన్ (కెప్టెన్)ముద్దం రవి,మద్దెల పవన్,గడిగా శివ,ఎట్టమల తిర్మలేష్,ఐతపాక ప్రభాస్ కి గుండు నగేష్ స్పెన్సర్ గా 3000 వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.



# బేగంపేట శివారులో చిరుతపులి సంచారం.....

అడుగులు పరిశీలించి నిర్ధారించిన ఫారెస్ట్ అధికారులు...

జగదేవపూర్ మండల్ నుంచి వచ్చినట్లు అనుమానాలు....

అప్రమత్తంగా ఉండాలని రైతులు ప్రజలు, పరిసర గ్రామ వాసులకు సూచనలు......





రాజాపేట, జనవరి 17, (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం బేగంపేట గ్రామ పరిసర ప్రాంతంలో చిరుత పులి అడుగులు శనివారం గ్రామస్తులు రైతులు గుర్తించారు. దీంతో ఆందోళన చెంది రెవెన్యూ ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా నీల బాలకృష్ణ, సున్నం పర్రే సమీపంలో చిరుత పులి అడుగుజాడలు ఉన్నాయి. సంఘటన స్థలానికి తహసిల్దార్ ప్రదీప్, జిల్లా ఫారెస్ట్ అధికారులు చేరుకొని అడుగులను పరిశీలించారు. ఈ కారణం చేత పులి సంచారం జరుగుతోందనే విషయంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు జగదేవపూర్ మండలం తిగుళ్ల మునిగడప వెంకటాపురం పరిసర ప్రాంతంలో పులి సంచరించిన అడుగులు రైతులు గ్రామస్తుల ద్వారా ఫారెస్ట్ అధికారులు కనుగొన్నారు. అదే పులి బేగంపేట వైపు వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ సంచరించొద్దని, ఒంటరిగా రైతులు కూలీలు వ్యవసాయ క్షేత్రాల కు వెళ్ళవద్దని సూచించారు. పులి అడుగులతో బేగంపేట గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## ఖరారైన భూదాన్ పోచంపల్లి మున్సిపల్ రిజర్వేషన్లు

చైర్మన్ పీఠం జనరల్‌కు కేటాయింపు

భూదాన్ పోచంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి):

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ పీఠంతో పాటు వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ శనివారం ముగిసింది. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని జనరల్ కేటగిరీకి కేటాయిస్తూ అధికారులు రిజర్వేషన్ ఖరారు చేశారు.

మొత్తం 13 వార్డుల్లో ఎస్టీకి 1, ఎస్సీకి 1, బీసీలకు 4 (2 మహిళలు, 2 జనరల్), జనరల్‌కు 7 (మహిళలు 4, జనరల్ 3)గా రిజర్వేషన్లు ప్రకటించారు.

వార్డు వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి: 1వ వార్డు -- బీసీ మహిళ, 2వ వార్డు -- ఎస్సీ జనరల్, 3వ వార్డు -- జనరల్, 4వ వార్డు -- జనరల్, 5వ వార్డు -- బీసీ జనరల్, 6వ వార్డు -- జనరల్ మహిళ, 7వ వార్డు -- జనరల్ మహిళ, 8వ వార్డు --ఎస్టీ జనరల్, 9వ వార్డు -- బీసీ మహిళ, 10వ వార్డు -- జనరల్ మహిళ, 11వ వార్డు -- జనరల్, 12వ వార్డు -- బీసీ జనరల్, 13వ వార్డు -- జనరల్ మహిళ

ఈ మేరకు రిజర్వేషన్లు ఖరారైనట్లు అధికారులు వెల్లడించారు.

# నందికొండ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

చైర్మన్ పదవి ఎస్సీ జనరల్‌కు కేటాయింపు

పారదర్శకంగా వార్డు రిజర్వేషన్ల ఖరారు

12 వార్డుల వారీగా రిజర్వేషన్ల జాబితాను అధికారికంగా

- మున్సిపల్ కమిషనర్ వేణు ప్రకటించారు

నాగార్జునసాగర్ జనవరి 17 ప్రజా జ్యోతి




నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వార్డుల వారీ రిజర్వేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వేణు ఒక ప్రకటనలో ప్రకటించారు అనంతరం శనివారం ఆయన రిజర్వేషన్ల తుది జాబితాను విడుదల చేశారు,ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి జనాభా ప్రాతిపదికన, నిబంధనల ప్రకారం ఎన్నికల కమిషనర్ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు వెల్లడించారు,ఈసారి నందికొండ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ జనరల్ కు కేటాయించడ మైనది పేర్కొన్నారు,ప్రతి వార్డులోనూ సామాజిక సమతుల్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని పేర్కొన్నారు.

వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు

మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి 1వ వార్డు జనరల్ మహిళా,2వ వార్డు బి.సి మహిళా,3వ వార్డు జనరల్, జనరల్,4వ వార్డు జనరల్ మహిళా 5వ వార్డు ఎస్.సి జనరల్ 6వ వార్డు ఎస్.టి జనరల్,7వ వార్డు జనరల్ మహిళా,8వ వార్డు బి.సి మహిళా,9వ వార్డు జనరల్ జనరల్,10వ వార్డు జనరల్ మహిళా,11వ వార్డు బి.సి జనరల్,12వ వార్డు ఎస్.సి మహిళా,ఈ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు తెలిపారు ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కమిషనర్ సూచించారు,రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు ఎన్నికల సిబ్బందికి సహకరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి అని ఆయన కోరారు. అలాగే మున్సిపాలిటీ అభ్యర్థులు, నిబంధనల ప్రకారం తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# సబ్ కలెక్టర్ పై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు



మిర్యాలగూడ, జనవరి 17,( ప్రజాజ్యోతి ):

మున్సిపల్ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఇందిరమ్మ ఇస్త్రామంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో కలిసి సబ్ కలెక్టర్ దరఖాస్తు ఫారాలను విడుదల చేయడంపై చర్యలు తీసుకోవాలంటూ శనివారం బిజెపి వన్ టౌన్ టూ టౌన్ అధ్యక్షులు బంటుగిరి, పెద్ద బోయిన వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు చిలుకూరి శ్యామ్, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి గెజిట్ సర్క్యులర్ లేకుండా బార్కోడ్ ఉన్న దరఖాస్తు ఫారాలను చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని, దీనికి సబ్ కలెక్టర్ సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ప్రజాపాలన పేరుతో అన్ని వార్డులో మీటింగ్లు పెట్టి తీసుకున్న అప్లికేషన్ ఫారాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. అధికార పార్టీ మోసాలను ప్రజలకు వివరించి ఎండగడతామన్నారు.

# ఘనంగా శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణం





సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి):మాస శివరాత్రిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషి మాత దేవాలయంలో శనివారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్వతి గంగాదేవి శివుడు , చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రాలను అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు.అంతకుముందు మూలవిరాట్ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ మాట్లాడుతూ ప్రతి నెల మాస శివరాత్రి రోజున పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, సహాయ కార్యదర్శులు దేవరశెట్టి సోమయ్య, బజ్జురి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, మోదుగు లక్ష్మారెడ్డి, కర్నాటి సూర్య కళ, తెల్ల పల్లవి, బచ్చు నీరజ, ప్రొద్దుటూరు విజయలక్ష్మి, మంత్రాల పద్మ, అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారయ్యాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వార్డుల రిజర్వేషన్లను ప్రకటించారు.1వ వార్డు - ఎస్టీ జనరల్,2వ వార్డు - బీసీ, జనరల్, 3వ వార్డు - ఎస్సీ జనరల్, 4వ వార్డు - జనరల్ మహిళ, 5వ వార్డు ఎస్టీ మహిళ, 6వ వార్డు - జనరల్,7వ వార్డు ఎస్సీ జనరల్,8వ వార్డు - ఎస్సీ మహిళ,9వ వార్డు - జనరల్ మహిళ,10వ వార్డు -జనరల్,11వ వార్డు బీసీ మహిళ,12వ వార్డు - బీసీ జనరల్, 13వ వార్డు ఎస్టీ మహిళ, 14వ వార్డు - బీసీ జనరల్,15వ వార్డు - బీసీ మహిళ,16వ వార్డు - జనరల్,17వ వార్డు - బీసీ మహిళ,18వ వార్డు - జనరల్,19వ వార్డు - ఎస్సీ జనరల్,20వ వార్డు - జనరల్ మహిళ,21వ వార్డు - ఎస్సీ మహిళ,22వ వార్డు - జనరల్ మహిళ,23వ వార్డు - జనరల్ మహిళ,24వ వార్డు - జనరల్,25వ వార్డు - జనరల్ మహిళ,26వ వార్డు - జనరల్ మహిళ,27వ వార్డు - జనరల్ మహిళ,28వ వార్డు - ఎస్సీ,29వ వార్డు - జనరల్ మహిళ,30వ వార్డు - ఎస్సీ మహిళ,31వ వార్డు - జనరల్,32వ వార్డు - ఎస్టీ జనరల్,33వ వార్డు - జనరల్,34వ వార్డు - బీసీ జనరల్,35వ వార్డు - జనరల్ మహిళ,36వ వార్డు - బీసీ మహిళ, 37వ వార్డు - జనరల్, 38వ వార్డు - జనరల్, 39వ వార్డు - బీసీ మహిళ, 40వ వార్డు - జనరల్, 41వ వార్డు - బీసీ, 42వ వార్డు - జనరల్, 43వ వార్డు - బీసీ మహిళ, 44వ వార్డు - జనరల్ మహిళ, 45వ వార్డు - జనరల్ మహిళ, 46వ వార్డు - జనరల్ మహిళ, 47వ వార్డు - బీసీ జనరల్, 48వ వార్డు - బీసీ జనరల్.

# కోదాడకు త్వరలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటన

నూతన నవోదయ స్కూల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన

కోదాడ రూరల్ జనవరి 17 (ప్రజాజ్యోతి)

త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కోదాడ లోని కెఆర్ఆర్ డిగ్రీ కాలేజీ స్థలం లో నిర్మించనున్న నూతన నవోదయ స్కూల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం కొరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కెఆర్ఆర్ డిగ్రీ కాలేజీ స్థలంలో నిర్మించనున్న నవోదయ స్కూల్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా అధికారులు ముందస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అప్రోచ్ రోడ్లు వేయాలని, శిలాఫలకం తయారు చేయించి అమర్చాలని, స్టేజి,శామియానాలు, ప్రోటోకాల్ ఏర్పాట్లు, గ్రౌండ్ చదును చేయించాలని, దుమ్ము లేవకుండా వాటర్ స్ప్రే చే యించాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమం లో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ఇంచార్జ్ డిఆర్డిఏ పీడీ శిరీష,డీపీఓ యాదగిరి, డిఎస్ఓ మోహన్ బాబు,,తహసీల్దార్ వాజీద్ అలీ,ఎంఈఓ సలీం షరీఫ్,ఆర్ అ బి అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 19న ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 19న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం**

**టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి):బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం టీఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పుట్టిన రోజు సందర్భంగా టీఆర్పీ జిల్లా కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసిథ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం సాధించటం కోసమే తీన్మార్ మల్లన్న పార్టీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటీ చేసి ఘన విజయం సాధించారని అన్నారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రజా సమస్యలపై



స్పందిస్తూ, ప్రశ్నిస్తూ బహుజనులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి అంజయ్య, మీర్ అక్బర్,పట్టణ పార్టీ అధ్యక్షులు కుంభం నాగరాజు,జిల్లా మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంజుల గౌడ్,నారాయణదాసు కవిత, ఉపాధ్యక్షురాలు వర్రె కవిత,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసే జిరాంజీ 2025 చట్టాన్ని రద్దు చేయాలి

## బొల్లు యాదగిరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

ఆలేరు జనవరి 17 (ప్రజాజ్యోతి)

కార్మిక కర్షక చైతన్య పోరుబాట యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు వచ్చిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక కర్షకులతో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోల్లు యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 11 సంవత్సరాల పరిపాలన కాలం నుండి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం అనేక కుట్రలు చేస్తుందని 2005లో వామపక్షాలు కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తెచ్చి వామపక్షాలు దేశవ్యాప్తంగా ఉన్న కరువు పరిస్థితులు గ్రామీణ పేదల పరిస్థితి మార్చడం కోసం వలస కార్మికులను తగ్గించడం కోసం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని అనేక పోరాటాలు అనంతరం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చారు పెట్టుబడిదారులకు బడా భూస్వాములకు కొమ్ముగాస్తున్న బిజెపి ప్రభుత్వం పేదల కడుపు కుట్టడం కోసం ఉపాధి హామీ నీ నిర్వీర్యం కోసం కుట్రలు చేస్తుంది గతంలో ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా 90 శాతం ఉండి రాష్ట్ర ప్రభుత్వం 10% వాటా కలిగి ఈ కార్యక్రమం నిర్వహించాయి కానీ బిజెపిప్రభుత్వ తీసుకువచ్చిన చట్టంలో కేంద్రం వాటా 60 శాతం రాష్ట్రాల వాటా 40% గా ఉంచడం వలన ఈ భారాన్ని మేము మోయలేమని రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేసే పరిస్థితులు ఉన్నాయి గతంలో సంవత్సరంలో 100 రోజు పనీదినాలు కల్పించినప్పటికీ నూతన చట్టంలో వ్యవసాయ పనులలో కాలంలో ఉపాధి హామీ పని ఉండదు అని చెప్పి నిర్ణయించడం వలన వ్యవసాయ కార్మికులకు కూలి తగ్గిపోయే పరిస్థితి ఉందని ప్రస్తుతం ఉపాధి హామీ పనుల వల్ల కొద్దిగా కార్మికుల శ్రమకు డిమాండ్ ఉండడం వలన పనిచేసే కుటుంబాలు పోషించుకునే పరిస్థితి ఉందని అన్నారు ఉపాధి హామీ పనిలో యంత్రాల పనిని 60 శాతం గుర్తించడం వలన కార్మికులకు పని దొరకని పరిస్థితి ఉంటుందని అన్నారు కార్మికుల హక్కులకు సంబంధించి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లుగా తీసుకురావడం వెనుక కార్పొరేటర్ శక్తులకు దేశ కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే ప్రయత్నం బిజెపి చేస్తుందని ఈ లేబర్ కోట్ల వలన కార్మికులు కార్మిక సంఘం ఏర్పాటు చేసుకుని హక్కు కోల్పోతారని కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు నష్టపరిహారాన్ని పొందే హక్కు కోల్పోతాడని అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన ఎనిమిది గంటల 10 విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిగంటలను తీసుకువస్తున్నారని దీనివల్ల కార్మికుడు కాల్ మీ కుటుంబాల మానసిక స్థితిపై ప్రభావం పడుతుందని కార్మికులకు కర్షకులకు వ్యతిరేకంగా పరిపాలన సాగిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కర్షక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఈ నెల 19న నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దాని జయప్రదం చేయడం కోసమే జిల్లా వ్యాప్తంగా కార్మిక కర్షక చైతన్య పోరాటం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈనెల 19న భువనగిరి పట్టణంలో కార్మిక కర్షక చైతన్య గర్జన నిర్వహించినట్లు ఈ కార్యక్రమానికి సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు బృందం సభ్యులు ముందుగా పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు ,సిఐటియు జిల్లా కార్యదర్శి



కల్లూరి మల్లేశం ,సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ,సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ ,ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సిఐటియు మండల కన్వీనర్ సంఘి రాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చెక్క రమేష్ ,బోడ వెంకటయ్య, మిషన్ భగీరథ సంఘం నాయకులు పంగ కుమార్, గదపాక యాదగిరి ,హమాలి సంఘం నాయకులు గోపాల, జగన్ ,బండ సిద్ధులు, బర్ల సిద్దులు ,ఎస్ఎఫ్ఐ నాయకులు కాసుల నరేష్ చౌడబోయిన యాదగిరి దండు ఐలయ్య మహిళా సంఘం నాయకులు చెక్కిళ్ల ఉప్పలమ్మ ,రైతు సంఘం నాయకులు గనగాని మల్లేష్, గీత కార్మిక సంఘం నాయకులు నల్లమస తులసయ్య, పొన్నగాని లక్ష్మయ్య , బిక్షపతి, అనుమంతు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా భోజనం పొట్లాల పంపిణీ

**మిర్యాలగూడ, జనవరి 17,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నజన్మదినం సందర్భంగా శనివారం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యక్తిగత సహాయకుడు బొమ్మన బోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో పేదలకు భోజనం పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఎంతోకాలంగా పేద వర్గాల కోసం అనేక పోరాటాలు చేసి గ్రాడ్యుయేటెడ్ ఎమ్మెల్సీగా విజయం సాధించడమేగాక బలహీన వర్గాల కోసం పార్టీ నిర్మించి అగ్రవర్ణ సంకెళ్ళ నుండి బహుజనులకు విముక్తి కల్పించే దిశగా పోరాటం చేస్తున్నారన్నారు. ఎప్పటికైనా ఆ పోరాటం ఫలిస్తుందని ఆయన అన్నారు. ఎంతో మంది పేదలకు ఆదర్శంగా నిలవడమే కాక అన్యాయం జరిగిన ప్రతి చోట న్యాయం దిశగా అడుగులు వేస్తూ ఎంతోమందికి న్యాయం చేసిన వ్యక్తిగా తీన్మార్ మల్లన్న మిగిలాడని అన్నారు. నేటికీ బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్న మల్లన్న జన్మదినం మిర్యాలగూడ లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మల్లన్న ముందు ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాజకీయంగా అనేక పదవులుఅనుభవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవునికోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, నాయిని భాస్కర్, రాంబాబు, బొమ్మగాని దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి క్రీడోత్సవాల బహుమతి ప్రధానం.



**నాగారం జనవరి 17ప్రజా జ్యోతి.**

సంక్రాంతి క్రీడోత్సవాలను పురస్కరించుకొని నాగారం మండల కేంద్రంలో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం కబడ్డీ,వాలీబాల్, క్రికెట్ తోపాటుగా మహిళలకు ముగ్గుల పోటీల క్రీడలను నిర్వహించారు.క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి,గుంటకండ్ల సురేష్ రెడ్డి చేతుల మీదుగా క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతులను వాలీబాల్-3000రూ. కబడ్డీ-3000రూ. అందజేశారు.వాలీబాల్ ద్వితీయ బహుమతులను నాగారం ఉపసర్పంచ్ వంగూరి అంజి యాదవ్ 2000 రూ.కబడ్డీ ద్వితీయ బహుమతి 2000 రూ.ఎలుక కృష్ణ ఎలుక శ్రీధర్ లు అందజేశారు. క్రికెట్ ప్రథమ బహుమతి 3000 రూ నవతరం యూత్ సభ్యులకు బొబ్బలి లింగమల్లు, చిప్పలపల్లి అంజయ్య అందజేశారు.ద్వితీయ బహుమతి 2000 రూ. బరపాటి పర్శ,చిప్పలపల్లి వెంకన్నలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక సైదులు, సీనియర్ నాయకులు గంట నరసయ్య,మండల నాయకులు కూరం వెంకన్న, క్రీడాకారుల కమిటీ సభ్యులు కొమురెల్లి,పండు,అజయ్, చిన్ని,శంకర్,లింగస్వామి శోభన్,తదితరులు పాల్గొన్నారు.

# వర్ధమానుకోట వాసికి గ్రూప్ 3 ఉద్యోగం

**నాగారం జనవరి 17 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన సంగిశెట్టి.మదార్ పెద్ద కుమారుడు మధు కు గ్రూప్ - 3లో ఉత్తమ మార్కులు సాధించి ఉద్యోగం పొందారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం నియామక పత్రం అందజేశారు . ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వర్ధమానుకోట గ్రామంలో నీ నేటి యువత కు మధు మార్గదర్శి కావాలని కోరారు.



# చౌటుప్పల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- రూ.1.98 కోట్ల వ్యయంతో పైప్‌లైన్, బీటీ రోడ్డు, డ్రైనేజీ పనులు శంకుస్థాపన**

**- ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, జనవరి 17 ( ప్రజా జ్యోతి): చౌటుప్పల్**

మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన చౌటుప్పల్ మండలంలో పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పర్యటనలో భాగంగా చిన్నకొండూరు గ్రామంలోని పిలాయపల్లి కాలువ నుంచి లక్కారం పరిధిలోని లొద్దికుంట, గంగదేవికుంటలకు నీటి సరఫరా కోసం దివిస్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో రూ.1.10 కోట్ల వ్యయంతో చేపట్టిన పైప్‌లైన్ పనులను లింగోజిగూడెం గ్రామంలో రూ.88 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఫిషరీస్ జిల్లా చైర్మన్ పాశం సంజయ్ బాబు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, దివిస్ సంస్థ ప్రతినిధులు, విద్యుత్, ఇరిగేషన్ శాఖల





అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండ నగర పాలక సంస్థతో పాటు, ఇతర మున్సిపాలిటీల వార్డు స్థానాలకు మహిళా రిజర్వేషన్ లు ఖరారు.. బి.చంద్రశేఖర్





**నల్గొండ జనవరి17 (ప్రజా జ్యోతి ప్రతినిది)**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని నల్గొండ నగర పాలక సంస్థతో పాటు, ఇతర మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మహిళా రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి, బి.చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 6 మున్సిపాలిటీలు,నల్గొండ నగరపాలక సంస్థ మహిళా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ప్రకారం, అలాగే 2011 జనాభా ప్రాతిపదికన, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కలుపుకొని తక్కిన ఆరు మున్సిపాలిటీలలో 162 మున్సిపల్ వార్డులకు గాను నిబంధనల ప్రకారం 50 శాతం వార్డులను మహిళలకు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,చండూరు ఆర్డీవో శ్రీదేవి ,దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి కన్నారావు, టిఆర్ఎస్ బక్క పిచ్చయ్య, బిజెపి లింగస్వామి, సిపిఎం పార్టీ నర్సిరెడ్డి, టిడిపి పార్టీ వెంకటేశ్వర్లు, ఎంఐఎం పార్టీ రజియుద్దిన్, "ఆమె ఆద్మీ పార్టీ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సర్పంచ్ షాహినా యాకూబ్ వలి.

నాగారం,జనవరి 17 ప్రజా జ్యోతి.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని శాంతినగర్ సర్పంచ్ షేక్ షాహినా యాకుబ్ వలి అన్నారు. వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న కంప చెట్లను,మట్టిని తొలగించే కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ మాట్లాడుతూ మన చుట్టుపక్కల ఉండే ఇంటి పరిసరాలలో ఉండే పిచ్చి మొక్కలను,కంపచెట్లను ఎవరికి వారే సతహాగా తొలగించుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెపాక మల్లయ్య,మైనారిటీ అధ్యక్షులు సైదులు,వార్డు మెంబర్లు కాలియ,సైదులు,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కో ఆర్డినేటర్ అక్బర్ షేక్,యూత్ అధ్యక్షులు బాష,అక్బర్ పాష,జాను,సురేష్,హుస్సేన్,కరీం,శేఖర్,జాని,మైసయ్య,మదార్,నాగుల్ మీరా,సోమయ్య,మండల కో ఆర్డినేటర్ అక్బర్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా పరిషత్ సీఈవో బి. శ్రీనివాసరావు



నల్గొండ జనవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో బి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవో, ఎంఈఓ, పిడి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 17వ నుంచి సీఎం కప్ పోటీలు జిల్లాలో ఘనంగా ప్రారంభం కానున్నాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేసుకోవాలని ఎంపీడీవోస్ ఎంఈఓ పి డి లను కోరారు. పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్రీడాకారులకు అవసరమైన మైదానాలు, వసతులు, తాగునీరు, వైద్య సదుపాయాలు సిద్ధం చేయాలని అన్నారు. శాంతిభద్రతల పరంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశం కల్పించాలన్నారు. సీఎం కప్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సంబ ంధిత శాఖల అధికారులు పాల్గొని తమ విభాగాలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, ఎంపీడీవోలు, ఎంఈవోలు పిడి లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఎస్సై నాగరాజు

నూతనకల్, జనవరి 17 ప్రజాజ్యోతి:

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని స్థానికి ఎస్సై నాగరాజు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రమాద స్థాలలో ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈమేరకు ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి, మొబైల్ ఉపయోగించి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని వివరించారు. అవగాహన కార్యక్రమాలు, తనిఖీలతో ప్రజల్లో రోడ్డుభద్రతపై చైతన్యం కల్పిస్తామని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తమ వంతు కృషి చేస్తామని, రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించమని, అతివేగంగా డేంజర్ డ్రైవింగ్ చేయమని పౌరులచే ప్రతిజ్ఞ చేయించారు ఎస్సై నాగరాజు. ఈ అవగాహన మేరకు భాగంగా రోడ్డు నియమ నిబంధనలు, సురక్షిత గమ్యం చేరడం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు, యువకులు స్థానికులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ పట్టణాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా.

### నల్గొండ పట్టణ అభివృద్ధి కోసం సుమారు 2000 కోట్లు ఖర్చు చేశా.

### అవసరమైతే మరో 2000 కోట్లు తెచ్చేందుకు సిద్ధం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి.

నల్గొండ జనవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్గొండ మున్సిపాలిటీ నగరపాలక సంస్థగా మారినందున నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో సుమారు 18.7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణాభివృద్ధికి ఇప్పటివరకే సుమారు రెండువేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అమృత్-2 కింద 216 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన ఎస్ టి పి నిర్మాణ పనులు జరుగుతున్నాయని ,అలాగే 56 కోట్ల 75 లక్షలతో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కొత్తగా 12 ట్యాంకులు , తాగునీటి పైప్లైన్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని, 53 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని, 109 కోట్ల రూపాయలతో ఎస్ డిఎఫ్ నిధులతో వరద కాలువల నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి పనులు, అంతర్గత రహదారుల పనులు కొనసాగుతున్నాయని ,మరో 14 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో బస్టాండ్ నుండి మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియం వరకు బిటి రోడ్డు పనులు జరుగుతున్నాయని, 18 కోట్ల టీయూఎఫ్ ఐ డి సి నిధులతో డిఈఓ ఆఫీస్ నుంచి మిర్యాలగూడ రోడ్డు వరకు, 545 కోట్లతో బైపాస్, 565 పానగల్ చాయ సోమేశ్వర దేవాలయం నుండి ఎస్ ఎల్ బి సి కాలనీ వరకు రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 260 కోట్ల ఆర్ అండ్ బి నిధులతో ఎస్ఎల్బీసీ మెడికల్ కాలేజ్ నుండి అద్దంకి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టామని, అలాగే పట్టణంలో ఐదు



సబ్ స్టేషన్లు మంజూరు చేయించడం జరిగిందని, ఇటీవల నాలుగు సబ్ స్టేషన్ ల శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. నల్గొండ నుండి మునుగోడు రోడ్డు, ధర్వేశిపురం రోడ్డు,ముశ్రంపల్లి రోడ్డు డబుల్ రోడ్ 100 కోట్ల రూపాయలతో పనులు 70 శాతం పూర్తి చేయడం జరిగిందని, నల్గొండ నుండి గుండపల్లి, కురంపల్లి వరకు 60 కోట్ల రూపాయల రోడ్డు పనులు 70% పూర్తయిందని చెప్పారు. 25 కోట్ల నాక్ బిల్డింగ్ 90% పూర్తి చేయడం జరిగిందని, 40 కోట్లతో నర్సింగ్ కాలేజీ శంకుస్థాపన చేశామని, సంవత్సర కాలంలోనే క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభించామని, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు ఎస్ ఎల్ బి సి వద్ద పురోగతిలో ఉన్నాయని, 250 కోట్ల రూపాయలతో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో కొత్త బిల్డింగ్ లతోపాటు, కొత్త కోర్సులు బి ఫార్మసీ ,ఎల్ఎల్బి తీసుకువచ్చామని, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు సెట్విన్ స్థాపించామని ,24 గంటలు నల్గొండ కార్పొరేషన్ లో ప్రతిరోజు కృష్ణానీటిని సరఫరా చేసేందుకు 125 కోట్ల రూపాయల డి పి ఆర్ తో ప్రభుత్వ మంజూరుకు పంపించామని, అలాగే 140 కోట్ల రూపాయలతో లతీఫ్ సబ్ దర్గా, బ్రహ్మంగారి గుట్టకు ఘాట్ రోడ్ మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, మార్చి లోపు ఈ. పనులు పూర్తవుతాయని తెలిపారు. నాలుగు కోట్ల ఎన్సిఏపీ నిధులతో పట్టణంలో పార్కుల అభివృద్ధి, మీడియ న్ ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, కోటి 43 లక్షలతో మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ సెంటర్ కు నూతన భవనం నిర్మిస్తున్నామని, పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు కోటి రూపాయలతో ఎన్ హెచ్ ఎం నిధులతో ఫుడ్ స్ట్రీట్ అభివృద్ధి చేయడం జరిగిందని, మున్సిపాలిటీలోని సాధారణ నిధుల ద్వారా 55 కోట్లతో వివిధ పనులు చేసామని, 15వ ఆర్థిక సంఘం కింద రెండు కోట్ల 24 లక్షలతో మున్సిపాలిటీకి అవసరమైన జెసిబిలు, ట్రాక్టర్లు కొనుగోలు చేశామని, కోటి 30 లక్షల సబ్ ప్లాన్ ద్వారా పట్టణంలో 16



వార్డులలో పనులు మొదలుపెట్టామని, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఐదు కోట్ల రూపాయలతో లాప్రోస్కోపిక్, చిన్నపిల్లల వర్మర్ కోసం వసతులు కల్పించామని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో 10 కోట్ల రూపాయలతో బొట్టు గూడా ప్రైమరీ పాఠశాలను, హైస్కూల్ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో డిజిటల్ క్లాస్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ అయినందున కేంద్రం ద్వారా నేరుగా నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల పట్టణ ప్రజలు సామరస్యంతో పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేలన్నదే తన ధ్యేయమని, హైదరాబాద్ కు సమాంతరంగా నల్గొండను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి పట్టణంలోని వీటి కాలనీ, చింతల్ పార్క్, దేవరకొండ రోడ్డు, సావర్కర్ నగర్, పాలిటెక్నిక్, తదితర ప్రాంతాలలో 18 కోట్ల 70 లక్షలతో చేపట్టనున్న పార్కులు, రహదారులు, బిటి రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్లు, తాగునీటి సరఫరా తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మొదటిసారిగా కార్పొరేషన్ అయిన నల్గొండ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ప్రజారోగ్య సంస్థ సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ పరుశురాం, ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు



# ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు

## భారత్ హెచ్చరికతో స్వదేశానికి పౌరులు

## రెండు విమానాల్లో పలువురిక రాక

**న్యూఢిల్లీ,**

ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు' అని చెప్పుకొచ్చారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు. ఓ ఇంజనీర్ మాట్లాడుతూ.. 'ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి' అని అన్నారు.

# బృహన్ ముంబైలో బిజెపి కూటమి గెలుపు

## ఉద్దవ్ ఠాక్రేకు ప్రజలు గుణపాఠం చెప్పారు

## నటి, ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు

**ముంబై,**

బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి శివసేన ఆధిపత్యానికి గండిగొట్టి బీజేపీ, శివసేన మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది తమ అందరికీ గొప్ప విజయమని అన్నారు. బీఎంసీ ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయానికి ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, పార్టీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారామె. ఇదే సమయంలో గతంలో ముంబైలోని తన ఆఫీసు కూల్చివేత ఘటనను గుర్తు చేసుకుంటూ ఉద్ధవ్ ఠాక్రే పార్టీపై విమర్శలు గుప్పించారు. గతంలో నన్ను వేధించిన వారిని, నా ఇంటిని కూల్చేసిన వారిని, మహారాష్ట్ర నుంచి వెళ్లిపోవాలని బెదిరించిన వారిని ఇప్పుడు రాష్ట్రమే వదిలేసింది. మహిళా విద్వేషులు, బంధుప్రీతి మాఫియాకు ప్రజలు సరైన చోటు చూపించారు' అని కంగనా రనౌత్ విమర్శించారు.

# పోలీసుల వేధింపులతో తెలంగాణ ఉద్యమకారుడు ఆత్మహత్యాయత్నం

## -- నిడమనూరులో తీవ్ర ఉద్రిక్తత..

**నిడమానూరు,జనవరి 17(ప్రజాజ్యోతి)**

:నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో తీవ్ర ఆందోళనకర ఘటన చోటుచేసుకుంది. నిడమనూరు గ్రామానికి చెందిన ఉన్నం ఈశ్వరప్రసాద్ ఎన్నికల సమయంలో సోషల్





మీడియాలో రాజకీయ పోస్టులు పెట్టిన కారణంగా, ఎలాంటి కేసు లేదా ఫిర్యాదు నమోదు కాకుండానే గత 15 రోజులుగా పోలీసులు కక్షపూరితంగా వేధిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.పోలీసులు ప్రతిరోజూ ఇంటికి వెళ్లి తనిఖీలు చేయడం, అరెస్టు భయం కలిగించడం వల్ల ఈశ్వరప్రసాద్ ఊరిలో లేకుండా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. శనివారం ఉదయం అతడిని పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లినారుఅబశ్రీశ్రీ.అనంతరం ఈ వేధింపులను తట్టుకోలేక అతని అన్న, తెలంగాణ ఉద్యమకారుడు ఉన్నం విజయభాస్కర్ నిడమనూరు పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు.తక్షణమే అతడిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ప్రాణాపాయ పరిస్థితి నుంచి కోలుకుంటున్నట్లు సమాచారం. ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# జిల్లాలో పురపాలక ఎన్నికల హీట్

## నేతల్లో మొదలైన కోలాహలం

**మహబూబాబాద్,**

జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పురపాలక ఎన్నికలకు త్వరలో షద్యూల్ వెలువడనుండడంతో పాటు, రిజర్వేషన్లు కూడా కొలిక్కి వచ్చాయి. దీంతో పట్టణాల్లో సందడిమొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల పురపాలక సంఘాల్లో సామాజిక వర్గాల వారీగా వార్డుల సంఖ్య కోటాను ప్రకటించింది. దీంతో ఆశావాహులు ఏ వార్డులు ఏ కేటగిరికి రిజర్వు కావచ్చు అంటూ అంచనాలు వేస్తున్నారు. దీంతో పట్టణాల్లో సర్వత్రా వార్డుల రిజర్వేషన్లపై చర్చకొనసాగుతుంది. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పురపాలక సంఘం అధికారులు కూడా వార్డుల రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తులు చేసి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు సమాచారం. సమావేశాలు.. సంప్రదింపులు వార్డు కౌన్సిలర్లు, ఛైర్మన్లు/ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకులు ఆశావాహుల నుంచి పేర్లను తీసుకోవడంతో పాటు గెలుపు గుర్రాలు ఎవరనే అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్, భారాస, భాజపా, సీపీఐ, సీపీఎం పార్టీలు పుర ఎన్నికలకు సై అంటూ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. అధికార పార్టీ పురపాలక సంఘాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇటీవల మహబూబాబాద్, డోర్నకల్‌లో పర్యటించి అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి పట్టణంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశంచేశారు. గత నెలలో బిఆర్స్ నేత కేటీఆర్ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరై పురపాలికల్లో కూడా భారాస విజయం సాధించేందుకు సమష్టి కృషి చేయాలంటూ ముఖ్యనేతలకు సూచించి ఉత్సాహాన్ని నింపారు. భాజపా నాయకులు సైతం జిల్లా, పురపాలక సంఘాలవారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా పోటీకి మేము సై అంటూ వార్డుల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించారు.